APTEL/2008/28200

## రికార్డు స్థాయిలో రూ.1,100 కోట్లు పట్టివేత

న్యూఢిల్లీ: ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఆదాయం పన్ను శాఖ జరిపిన దాడుల్లో రికార్డు స్థాయిలో రూ.1,100 కోట్లు విలువచేసే నగదు, ఆభరణాలు పట్టుబడ్డాయి. 2019లో రూ.390 కోట్లు పట్టుబడగా, దానికంటే182 శాతం అధికంగా ఈసారి నగదు పట్టుబడింది. మే 30వ తేదీ వరకూ పట్టుబడిన సొమ్ము దాదాపు రూ.1100 కోట్లు విలువ చేస్తుందని ఆదాయం పన్ను వర్గాలు తెలిపాయి. ఐటీ దాడుల్లో అత్యధికంగా పట్టుబడిన రాష్ట్రాల్లో కర్ణాటక అగ్రస్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో రూ.200 కోట్లు విలువచేసే నగదు, ఆభరణాలు పట్టుబడ్డాయి. తమిళనాడు రూ.150 కోట్లతో రెండో స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాలో పట్టుబడిన సొమ్ము రూ.100 కోట్లకు పైమాటే.




# తెలంగాణ ఫోకస్

నుండి

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## ప్రభుత్వ ఆస్పత్రులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది

ప్రభుత్వ ఆస్పత్రులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆస్పత్రి క్యాంటీన్లకు బిల్లులను చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిందని తెలిపారు. రూ.20 కోట్ల బిల్లులు చెల్లించకపోవడంతో రోగులు, వైద్యులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ దవాఖానాల్లో రోగులు, డ్యూటీ డాక్టర్లకు ఆహారం సరఫరా చేస్తున్న డైట్ క్యాంటీన్లకు రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజులుగా బిల్లులు చెల్లించడం లేదు. దీంతో డైట్ క్యాంటీన్ సప్లై చేస్తున్న వారి బకాయిలు రూ.20 కోట్లకు చేరుకుంది. కొంతకాలంగా బిల్లులు రాకపోవడంతో పాటు సరుకుల ధరలు పెరగడంతో క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేయడం తమకు ఇబ్బంది కలుగుతుందని గాంధీ, ఉస్మానియా, పెట్లబుర్జు, సంగారెడ్డి, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రులకు ఆహారం సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

సంపుటి: 16 సంచిక : 31 కరీంనగర్ శనివారం, జూన్ 01, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

## 'నేను వెళ్తున్నాను.. మళ్లీ వస్తానోరానో తెలియదు!



న్యూఢిల్లీ, మే 31: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఇటీవల బెయిల్ మీద బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈరోజు (శుక్రవారం) ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో రిలీజ్ చేశారు. జూన్ రెండో తేదీన జైలులో తాను సరెండర్ కానున్నట్లు ఆయన తెలిపారు. దేశాన్ని నియంతృత్వం నుంచి కాపాడేందుకు తాను మళ్లీ జైలుకు వెళ్లడం పట్ల గర్వంగా ఉందని చెప్పారు. అయినా ఢిల్లీలో తమ ప్రభుత్వ విధులు ఆగవని స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు తాను ఇంటి నుంచి జైలుకు బయలుదేరుతానని, జైలులో తనను హింసించే అవకాశం ఉందని ఆయన వీడియోలో పేర్కొన్నారు. రేపటితో 21 రోజుల బెయిల్ ముగుస్తుంది. ఆ మరుసటి రోజు తీహార్ జైలుకు వెళ్తున్నాను. ఈ సారి నన్ను ఎన్ని రోజులు జైలులో ఉంచుతారో తెలియదు. దేశాన్ని నియంతృత్వం నుంచి కాపాడేందుకు మళ్లీ జైలుకు వెళ్లడం గర్వంగా ఉంది. జైలులో నన్ను అనేక విధాలుగా హింసించారు. నా మందులు కూడా ఆపారు. 20 యేళ్లుగా డయాబెటిస్‌తో బాధపడుతున్నాను. జైలు నాకు ఇన్సులిన్ ఇంజెక్షన్ కూడా ఆపారు. నా షుగర్ లెవల్స్ 300-325కి చేరుకుంది. ఇన్ని రోజులు షుగర్ ఎక్కువగా ఉంటే కిడ్నీ, లివర్ పాడవుతాయి. వాళ్లంతా ఏం కోరుకుంటున్నారో.. ఎందుకు ఇదంతా చేస్తున్నారో నాకు తెలియదు. నా నోరు మూయించడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నించారు. కానీ అవేమీ ఫలించలేదు. నన్ను అరెస్ట్ చేసినప్పుడు నా బరువు 70 కిలోలు. ఇప్పుడు 64 కిలోలున్నాను. జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత నా బరువు పెరగడం లేదు. ఇది నా శరీరంలో ఇతర ఏదైనా పెద్ద వ్యాధికి సంకేతం కావచ్చని వైద్యులు అంటున్నారు. దేశాన్ని రక్షించడంలో నాకు ఏదైనా జరిగితే, ఈ పోరాటంలో నా ప్రాణాలు కూడా కోల్పోతే, బాధపడకండి. అయినా నేను లేకున్నా ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం యథావిధిగా పనిచేస్తూనే ఉంటుంది. మీ ఉచిత విద్యుత్, మొహల్లా క్లినిక్‌లు, ఆసుపత్రులు, ఉచిత మందులు, చికిత్స, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 24 గంటల విద్యుత్ ఇతర అన్ని పనులు కొనసాగుతాయి. మళ్లీ వచ్చిన తర్వాత ప్రతి మహిళకు రూ.వెయ్యి ఇస్తాను' అని కేజ్రీ వీడియోలో తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింత తీవ్ర దుమారం లేపుతోంది.

# తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

## కనివినీ ఎరగని రీతిలో సెలబ్రేషన్స్‌కు ప్లాన్!

జూన్ రెండున నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. అందుకు సంబంధించిన పనులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. గౌరవ వందన సమర్పణ కోసం రిహార్సల్స్ చేస్తున్నారు పోలీసులు. జూన్ రెండున నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. అందుకు సంబంధించిన పనులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. గౌరవ వందన సమర్పణ కోసం రిహార్సల్స్ చేస్తున్నారు పోలీసులు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతోన్న ఏర్పాట్లను పరిశీలించారు సీఎస్ శాంతకుమారి, డీజీపీ రవిగుప్తా, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి. వీవీఐపీలు వస్తుండటంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. పరేడ్ గ్రౌండ్స్‌తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలను బాంబ్‌స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్‌తో జల్లెడ పతున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో భారీ టెంట్ల తోపాటు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారు. ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక లాంజ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. జూన్ రెండున ఉదయం, సాయంత్రం ఘనంగా వేడుకలు నిర్వహించబోతోంది తెలంగాణ ప్రభుత్వం. జూన్ రెండున ఉదయం 10గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి చేసే జాతీయ పతాకం ఆవిష్కరణతో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు సీఎస్ శాంతకుమారి. అదేరోజు ట్యాంక్‌బండ్‌పై 5వేలమందితో ఫ్లాగ్ వాక్ నిర్వహించబోతున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో అతిరథ మహారథులను ఆహ్వానించింది. కాంగ్రెస్ అగ్రనేత సోనియా పాల్గొననున్నారు. సీఎం జెండా ఆవిష్కరణ అనంతరం ఆమె ప్రసంగించనున్నారు. ఇక, ఈ వేడుకలకు హాజరు కావాల్సిందిగా.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్వయంగా రేవంత్‌రెడ్డి ఆహ్వాన లేఖ రాయడం విశేషం.



ఈ వ్యక్తిగత లేఖను స్వయంగా కేసీఆర్‌కు అందించాలని%% ప్రొటోకాల్ సలహాదారుకు సూచించడం మరో విశేషం. అలాగే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు వివిధ పార్టీల ముఖ్యనేతలకు కూడా ఆహ్వానాలు పంపింది తెలంగాణ ప్రభుత్వం. ఆ వేడుకల్లో తెలంగాణ గీతాన్ని అవిష్కరించనున్నారు. అందె శ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని.. రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రులు, పార్టీ సీనియర్లతో సహా మిత్రపక్షాలతో సమావేశమైన రేవంత్.. పలు సూచనలు స్వీకరించారు. రెండున్నర నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ సిద్ధమైనా.. ప్రభుత్వ కార్యక్రమాల్లో మూడు చరణాలతో కూడిన రెండున్నర నిమిషాల గీతమే ఉపయోగిస్తారు. కీరవాణి నేతృత్వంలో గాయనీగాయకులు పాడిన గీతం.. అందరినీ అలరించింది.

## దేవుడి పట్ల విశ్వాసం ఉంటే ఇంట్లోధ్యానం చేసుకోండి.. మోదీపై ఖర్గే విసుర్లు



న్యూఢిల్లీ: కన్యాకుమారిలోని ధ్యానమందిరంలో జూన్ 1వ తేదీ వరకూ ప్రధానమంత్రి నరేంద్ర వెూదీ 'ధ్యానం'లో కూర్చొనుండటంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారంనాడు విమర్శలు గుప్పించారు. రాజకీయాలను మతంతో ముడిపెట్టడం సరికాదన్నారు. భగవంతుడి మీద అంతగా విశ్వాసం ఉంటే ఆ ధ్యానం ఏదో ఇంట్లోనే చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. ''రాజకీయాలు, మతం రెండింటినీ ఒకే గాట కట్టరాదు. వేర్వేరుగానే వాటిని ఉంచాలి. ఒక మతానికి చెందిన వ్యక్తి మీతో ఉండొచ్చు, మరొకరు మీకు దూరంగా ఉండొచ్చు. మతపరమైన భావోద్వేగాలను ఎన్నికలతో ముడిపెట్టరాదు. ఆయన (మోదీ) కన్యాకుమారి వెళ్లి డ్రామా అడబోతున్నారు. ఇందుకోసం భారీగా పోలీసు అధికారులను విధుల్లో ఉంచాల్సి వస్తుంది. తద్వారా ఎంతో ప్రజాధనం వృథా అవుతుంది. మీరు చేసే 'షో' వల్ల దేశానికి కీడు జరుగుతుంది. మీకు భగవంతుడి మీద విశ్వాసం ఉంటే ఆ పనేదే ఉంట్లోనే చేసుకోవచ్చు" అని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఏమి చెప్పినప్పటికీ దేశ ప్రజలు మాత్రం ఆయన నాయకత్వాన్ని అంగీకరించరాదనే నిర్ణయానికి వచ్చినట్టు ఖర్గే తెలిపారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఈ ఎన్నికల్లో ప్రధానాంశాలుగా ఉన్నాయన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాలు ప్రజల మనసుల్లో ఉన్నాయి. ఆంధ్రాలో వాళ్లు (బీజేపీ) కొన్ని సీట్లు గెలుచుకోవచ్చు, కానీ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్ ఉంది. యూపీలో కూడా కూటమి కారణంగా మాకు మరిన్ని సీట్లు వస్తాయని ఆయన చెప్పారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. రిజర్వేషన్లకు చరమగీతం పాడాలని బీజేపీ అనుకుంటున్నట్టు ప్రజలు గ్రహించారని ఖర్గే చెప్పారు. వారి ఉద్దేశం మంచిదైతే 30 లక్షల కేంద్ర ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసేవారని, వాటిలో సగం ఉద్యోగాలు పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు వచ్చేవని అన్నారు. 1982లో 'గాంధీ' సినిమా వచ్చేంత వరకూ ప్రపంచానికి గాంధీజీ గురించి తెలియదంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే మండిపడ్డారు. గుజరాత్‌కు చెందిన వ్యక్తికే (మోదీ) గాంధీజీ గురించి తెలియదంటే ఏమి చెప్పాలి? జాతిపిత గాంధీజీ గురించి మీరు ఎందుకు ప్రమోట్ చేయలేదు? అని ప్రశ్నించారు. "మీరు గుజరాతీ కూడా. మీకు గౌరవం ఇస్తున్నాం. మీరు మాత్రం గాడ్సే ఐడియాలజీతో వెళ్లాలనుకుంటున్నారు" అని ఖర్గే నిశిత విమర్శ చేశారు.

## బట్టబయలు అవుతున్న రెస్టారెంట్ల రహస్యాలు - కల్తీ ఫుడ్ పై సీరియస్

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతన్న పేరుమోసిన రెస్టారెంట్లు, హెూటళ్లపై ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ అధికారుల మెరుపుదాడులు చేస్తున్నారు. గతం వారం రోజులుగా హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖ హెూటల్స్, రెస్టారెంట్‌లపై రైడ్స్ చేసి వాటి భాగోతం బట్టబయలు చేస్తున్నారు. లొట్టలేసుకొని లాగించే ఫుడ్ ప్రియుల కళ్లు తెరిపిస్తున్నారు. హెూటల్స్, రెస్టారెంట్స్‌లో జరుగుతున్న వాస్తవ పరిస్థితిని ప్రజల కళ్లకు కడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతన్న పేరువెూసిన రెస్టారెంట్లు, హెూటళ్లపై ఫుడ్ సేఫ్టీ, టాస్క్‌ఫోర్స్ అధికారుల మెరుపుదాడులు చేస్తున్నారు. గతం వారం రోజులుగా హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖ హెూటల్స్, రెస్టారెంట్‌లపై రైడ్స్ చేసి వాటి భాగోతం బట్టబయలు చేస్తున్నారు. లొట్టలేసుకొని లాగించే ఫుడ్ ప్రియుల కళ్లు తెరిపిస్తున్నారు. హెూటల్స్, రెస్టారెంట్స్‌లో జరుగుతున్న వాస్తవ పరిస్థితిని ప్రజల కళ్లకు కడుతున్నారు. ప్రముఖ రెస్టారెంట్లు, హెూటళ్లపై మెరుపు దాడులు చేసి కాలం చెల్లిన ఆహారం, వస్తువులు, నూనె సీజ్ చేస్తున్నారు. రీసెంట్ గా మేడ్చల్‌లోని తాజా హాలిడే రెస్టారెంట్‌లో తనిఖీలు చేశారు. స్టోర్‌రూమ్‌లో ఫుడ్ కలర్స్ గుర్తించారు అధికారులు. అలాగే కుళ్లిపోయిన కూరగాయలు, నిమ్మకాయలు గుర్తించారు. లేబుల్ లేని టీపొడి, పురుగులు పట్టిన కొర్రలు సీజ్ చేశారు. అంతేకాకుండా వట్టినాగులపల్లి ప్రిజం రెస్టారెంట్, బార్‌లో అధికారులు తనిఖీలు చేశారు. కాలంచెల్లిన



ఆహార పదార్థాలు సీజ్ చేశారు. వంటగదిలో దుర్వాసన, మురుగునీరు పేరుకుపోయినట్లు గుర్తించారు. హైదరాబాద్‌లో షురూ చేసిన టాస్క్‌ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ దాడులను తెలంగాణ వ్యాప్తంగా కొనసాగిస్తున్నారు. ఖమ్మంలోని ప్రముఖ హెూటల్స్, రెస్టారెంట్‌లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. రెస్ట్ ఇన్, శ్రీశ్రీ, హవేలీ రెస్టారెంట్‌లో తనిఖీలు కొనసాగించారు. విస్తుపోయే నిజాలు కళ్లకు కట్టారు. నిల్వ ఉంచిన పాచిపోయిన చికెన్, నాసిరకం మసాలాలు సీజ్ చేశారు. రెస్ట్ ఇన్ హెూటల్లో వినియోగదారులకు విక్రయించేందుకు నిల్వ ఉంచిన చికెన్ కబాబ్ లను కాల్వలో వేయించారు ఫుడ్ కంట్రోలర్ అధికారులు. ఆహార పదార్థాల శాంపిల్స్ సేకరించిన అధికారులు హెూటల్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.

## నీళ్లివ్వండి మహాప్రభో

# తీవ్ర దుర్భిక్షానికి కారణాలేంటి?

ఢిల్లీ: నీటి యుద్ధాలు వస్తాయని పర్యావరణవేత్తలు ఎప్పటి నుంచో చెబుతున్నారు. ఆ మాటలకు అక్షర సత్యాలుగా నిలుస్తున్నాయి ప్రస్తుత పరిస్థితులు. మొన్నటి మొన్న బెంగళూరు నగరం తీవ్ర కరవులో అల్లాడిపోగా.. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీ వంతు వచ్చింది. అక్కడ నీటి కొరత ఎంతలా ఉందంటే.. ఏకంగా సీఎం కేజ్రీవాల్ సర్కార్ చేతులెత్తేసి శుక్రవారం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఎందుకో తెలుసా.. హరియాణా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఢిల్లీకి నీటిని సరఫరా చేయాలని. అది కూడా నెల రోజులపాటు. అంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో బుధవారం అత్యధికంగా 52.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇక అక్కడి నుంచి మొదలయ్యాయి నీటి కష్టాలు. రాజధాని ప్రజలు ఒక్క బకెట్ నీరు దొరికినా ఎలాగోలా సర్దుకుపోదామని అనుకుంటున్నారు. దీంతో ప్రభుత్వానికి వినతుల మీద వినతులు ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా ఏమీ చేయలేక నీరు ఇవ్వాలని అత్యుత్తమ ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది. ఎండల తీవ్రతతో ఢిల్లీకి నీటి అవసరం పెరిగిందని, రాజధాని అవసరాలను తీర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిటిషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. చాణక్యపురి సంజయ్ క్యాంప్ ప్రాంతం, గీతా కాలనీ సహా పలు ప్రాంతాలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. కాలనీలలోకి ట్యాంకర్లు వస్తున్నా.. ఆ నీరు ఏ మూలకూ చాలట్లేదు. కనీసం ఒక్క బకెట్ అయినా దొరుకుతుందా అనే ఆశతో గంటల తరబడి లైన్లలో వేచి చూస్తున్నారు. నీరు వృథా చేస్తున్న వారికి ప్రభుత్వం రూ.2 వేల జరిమానా



విధిస్తోంది. ఈ నిబంధనను కచ్చితంగా అమలు పరచడానికి 200 బృందాలను ఏర్పాటు చేసింది. ఢిల్లీ పరిస్థితి భవిష్యత్తులోనూ ఇలాగే ఉంటే నీటి యుద్ధాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు రాజధానికి ఏమైంది. పరిస్థితి ఎందుకింత అధ్వానంగా మారింది.

### అల్లాడుతున్న ప్రజలు

నీటి సమస్యపై ప్రభుత్వానికి దరఖాస్తులు చేసినా తమ వినతులను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూర్పు ఢిల్లీలోని గీతా కాలనీలో నివాసించే రుడాల్ మాట్లాడుతూ, "నీటి ఎద్దడి పెద్ద సమస్యగా మారింది. మేం ప్రభుత్వానికి రెండు దరఖాస్తులు రాశాం. కానీ పేదల మాట ఎవరు వింటారు? బతకాలంటే నీళ్లను కొనుక్కోవాల్సిందే. మునుపటి కంటే ట్యాంకర్ల ధరలు అమాంతం పెంచేశారు. మా బాధలు ఎవరు పట్టించుకుంటారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇకపై ప్రైవేట్ స్కూళ్లలో యూనీఫాం, బూట్లు, షూ అమ్మకాలు నిషేధం!



హైదరాబాద్, వేం 31: యూనిఫామ్‌లు, బూట్లు, బెల్టుల అమ్మకాల పేరిట తల్లిదండ్రులను దోచుకుంటున్న ప్రైవేట్ స్కూళ్ల అక్రమాలపై ప్రభుత్వం కొరడా విధించింది. స్టేషనరీ, పుస్తకాలు వంటి వాటిని లాభాపేక్ష లేకుండా అమ్ముకోవాలని తెలిపింది. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మేరకు హైదరాబాద్ డీఈవో ఆదేశాలు జారీ చేశారు. తాజా ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫాం, షూ, బుక్స్, స్టేషనరీ అమ్మకూడదు. ఈ నిబంధన హైదరాబాద్ జిల్లాలో నడుస్తున్న రాష్ట్ర పాఠశాలలతోపాటు పాఠశాలలకు కూడా వర్తిస్తుంది. ఈ పాఠశాలల ప్రాంగణాల్లో యూనిఫారాలు, షూ, బెల్ట్ మొదలైనవాటిని విక్రయించకూడదు. కోర్టు ఆదేశాల ప్రకారం.. పాఠశాల కౌంటర్‌లో పుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ విక్రయాలు ఏవైనా ఉంటే అవి వాణిజ్యేతరంగా, లాభాపేక్ష లేకుండా ఉండాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలను క్రమం తప్పకుండా పర్యవేక్షించేందుకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అన్ని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో యూనిఫారాలు, షూ, బెల్ట్ మొదలైనవాటిని అమ్మకుండా చూసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# జూన్ 3 నుంచి11 వరకు బడిబాట కార్యక్రమాలు



తెలంగాణ రాష్ట్రము లో బడిబాట కార్యక్రమాన్ని తొలుత జూన్ 1 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిం చాలని భావించింది. కానీ ఈ తేదీలను విద్యాశాఖ రీ షెడ్యూల్ చేసింది. బడి బాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉంటుం ది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చూడా ల్సి ఉంటుంది. చిన్నారుల ను అంగన్ వాడీ కేంద్రాల్లో కూడా చేర్పించాలని పేర్కొంది. కాగా బడిబాటలో భాగంగా కలెక్టర్ల నుంచి మొదలు డీఈవో, ఎంఈఓ, హెడ్ మాస్టర్, టీచర్ వరకు ప్రతి ఒక్కరికి ఒక్కో బాధ్యత అప్పగించారు. ఇదిలా ఉండగా జూన్ 3 నుంచి జూన్ 11 వరకు బడి బాట లో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు వీరు పాల్గొనాల్సి ఉంటుంది. జూన్ 12 నుంచి పాఠశాల లు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో 11 వరకు కీలకంగా మారనుంది. జూన్ 3న బడి బాటలో భాగంగా గ్రామాల్లో పలు ఆర్గనైజేష న్లతో సమావేశాలు నిర్వహిం చి అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సిన బాధ్యత సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఏఏపీసీ మెంబర్లు, హెచ్ఎం, టీచర్లు, పేరెంట్స్ పై ఉండనుంది. వచ్చే నెల 4న గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచారం చేపట్టి అడ్మిషన్లు జరిగేలా చేపట్టాల్సి ఉంటుంది. వచ్చేనెల 5 నుంచి 10 వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టి అంగన్‌వాడీ తో పాటు ప్రభుత్వ స్కూళ్లలో అన్ని క్లాసుల వారీగా అడ్మిషన్లు పొందేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. జూన్ 11న గ్రామ సభ నిర్వ హించి పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా వచ్చే నెల 12న పాఠశాల పున:ప్రారం భం కానుంది. 13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రామ్, లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న ఇంక్లూజివ్ ఎడ్యుకే షన్ డే అండ్ గర్ల్స్ ఎడ్యుకే షన్ డే, 18న డిజిటల్ క్లాసులు, ప్లాన్ టేషన్ పై అవేర్ నెస్ కల్పించను న్నారు. 19న స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు.

# ఆంధ్రుల కాలికి ముల్లు గుచ్చుకుంటే పంటితో తీస్తానని కేసీఆర్ అన్నది యాదికి లేదా



తెలంగాణ అధికారిక చిహ్నంపై, జయ జయహే తెలంగాణ గీతంపై బిఆర్ఎస్ చేస్తున్న వాటిపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం వేములవాడ పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు..వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన అందెశ్రీ రాసిన పాట జయ జయహే తెలంగాణ తెలంగాణ ఉద్యమ పేరుట అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పరిపాలించి విరు జయ జయ తెలంగాణ రాష్ట్ర గీతం చేయాలని సోయి లేని వారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించి జూన్ 2న ప్రకటించడానికి నిర్ణయం తీసుకొని రచయిత కవి అందెశ్రీ కి స్వర కల్పన రూపకల్పన చేయమని ఇస్తే ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణికి ఇస్తే తెలంగాణ గీతం, చిహ్నంపై అసవసర రాద్ధాంతానికి అవకాశం ఇస్తున్నారు.

# ముందుగా అరగంట

**హైదరాబాద్, మే :** లంగాణలో ప్రభుత్వ పాఠశాల జూన్ 12న పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత బడుల పనివేళలను విద్యాశాఖ సవరించింది. ఇకపై ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఉదయం 9 గంటలకే ప్రారంభం కానున్నాయి. మరోవైపు, ఉన్నత పాఠశాలలు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచే పనిచేస్తాయి. అయితే, వాటి పనివేళలను కూడా ఉదయం 9 గంటలకే మార్చాలని అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. అలాగే, వచ్చే విద్యా సంవత్సరానికి అకడమిక్ క్యాలెండర్‌ను కూడా విద్యాశాఖ విడుదల చేసింది.గతంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ఉదయం 9 గంటలకే ప్రారంభయమయ్యేవి. కానీ, 2023 ? 24 విద్యా సంవత్సరం నుంచి వీటి సమయాన్ని 9.30 గంటలుగా మార్చారు. అయితే, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉదయం 8 గంటలకే స్కూలు బస్సులెక్కి పోతుంటే, సర్కారు బడి పిల్లలు మాత్రం ఉదయం 9.30 గంటలకు వెళ్లడం వల్ల సర్కారు బడులపై తల్లిదండ్రులకు చులకన భావం ఏర్పడుతుందని విద్యాశాఖ అధికారులు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు వివరించారు. దీంతో బడి వేళల్లో మార్పులు చేశారు. మరోవైపు.. హైస్కూళ్లను 9.30 గంటలకు తెరిస్తే సాయంత్రం 4.45 గంటల వరకు విద్యార్థులు బడిలోనే ఉండాల్సి ఉంటుందని, దీనివల్ల చలి, వర్షాకాలాల్లో వారు ఇళ్లకు వెళ్లేసరికి ఆలస్యమై, బాలికలకు రక్షణ కరువవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో వీరి బడి సమయాన్ని కూడా మార్చితే ఎలా ఉంటుందనే కోణంలో విద్యాశాఖ అధికారులుప్రణాళికలు రచిస్తున్నారు.ఆరు, ఏడు తరగతుల గణితం సబ్జెక్టును ఇక నుంచి భౌతికశాస్త్రం ఉపాధ్యాయులే బోధించాలని



ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రెండు తరగతులకు గణితం టీచర్లు బోధిస్తే వారిపై పనిభారం పెరుగుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.కేలండర్ ఇదే..విద్యా సంవత్సరం ప్రారంభం: 2024 జూన్ 12విద్యా సంవత్సరం లాస్ట్ వర్కింగ్ డే: 2025 ఏప్రిల్ 24మొత్తం పని దినాలు: 229వేసవి సెలవులు: 2025 ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు (49 రోజులు)దసరా సెలవులు: అక్టోబర్ 13 నుంచి 25 వరకు (13 రోజులు)క్రిస్మస్ సెలవులు: డిసెంబర్ 23 నుంచి 27 వరకుసంక్రాంతి సెలవులు: 2025 జనవరి 12 నుంచి 17 వరకుపదో తరగతి సిలబస్ పూర్తి చేయాల్సిన తేదీ: 2025 జనవరి 101 నుంచి 9వ తరగతి సిలబస్ పూర్తి చేయాల్సిన తేదీ: ఫిబ్రవరి 28రోజూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 5 నిమిషాల పాటు యోగా, మెడిటేషన్ క్లాసులు

# కేసీఆర్ మళ్లీ సైలెంట్



**హైదరాబాద్, మే :** నేటి రాజకీయాల్లో సోషల్ మీడియాకు ఉన్న ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రతి పార్టీకి తప్పకుండా ఒక ఐటీ సెల్ మెయింటెయిన్ చేయక తప్పని పరిస్థితి. అలాగే, నాయకుల వ్యక్తిగత ఖాతాలు, పేజీలు నడుపుతుంటారు. అందుకోసం ప్రత్యేక సిబ్బంది కూడా పని చేస్తుంటారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చాలా చురుకుగా ఉంటారని అందరికీ తెలుసు. సోషల్ మీడియా వేదికగా ఆయన చాలా విషయాలు పంచుకుంటూ ఉంటారు. ప్రజలను, ముఖ్యంగా యువతను చేరువ కావడానికి ఇది మంచి మార్గం. మాజీ సీఎం కేసీఆర్ కూడా ఈ దారిని పార్లమెంటు ఎన్నికల ముందు ఎంచుకున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కేసీఆర్ ప్రజల మధ్యకు వెళ్లడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. బస్సు యాత్రలు, సోషల్ మీడియా ఖాతా, టీవీ ఛానల్ ఇంటర్వ్యూ ఇలా చాలా మార్గాల్లో ప్రయత్నించారు. తమ నాయకుడు ప్రజల్లోకి రావడం మంచిదని ఆయన అభిమానులు శుబపరిణామంగా అనుకున్నారు. కానీ, పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే షరా మామూలే. కేసీఆర్ ఎక్కడా కనిపించడం లేదు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో కూడా కేటీఆరే ఎక్కువగా కనిపిస్తున్నారు. దీంతో కేసీఆర్ మళ్లీ తన దిశ మార్చుకున్నారా? అనే చర్చ జరుగుతున్నది.సోషల్ మీడియాలోనూ కేసీఆర్ ప్రెజెన్స్ మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగిలింది. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎక్స్‌లో ఆయన అరంగేట్రం చేశారు. వచ్చిన రెండు రోజులకు తన ట్వీట్లతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపారు. కరెంట్ కోతల గురించి ఘాటైన ట్వీట్లు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన సర్క్యూలర్ వివాదాన్ని రేపారు. ఈ వివాదం చినికి చినికి మన్నె క్రిశాంక్ అరెస్టు వరకు వెళ్లింది. ఆ తర్వాత మే 1న కార్మికులకు మేడే శుభాకాంక్షలు చెప్పి తన ఎక్స్ ప్రయాణానికి తాత్కాలిక విరామాన్ని ప్రకటించారు. కేసీఆర్ ఎక్స్ ఖాతా మొదలు పెట్టి నెల పూర్తి కావొస్తోంది. ఇన్ని రోజుల్లో ఏడు పోస్టులు పెట్టిన కేసీఆర్ మే 1వ తేదీ నుంచి మరే పోస్టూ పెట్టలేదు.

# రిటైర్మెంట్ రోజే పెన్షన్ మంజూరు పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, మే -31: శుక్రవారం రిటైర్మెంట్ పొందిన సమీకృత జిల్లా కలెక్టర్ దఫేదారుకు పెన్షన్ మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అందించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పదవి విరమణ పొందిన రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్.రాములు, కలెక్టరేట్ దఫేదర్ జి.మల్లేశం లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ గా సిహెచ్ రాములు అందించిన సేవలు ప్రశంసనీయమని, అనేక ఒత్తిడులను తట్టుకొని ప్రశాంతంగా విధులు నిర్వహించి అనేక ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వానికి అనేక శాశ్వత ఆస్తులను నిర్మించారని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖలో దఫేదారుగా మల్లేశం తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించారని, కొత్తగా వచ్చే అధికారులకు క్షేత్రస్థాయిలో పరిస్థితులను క్లుప్తంగా వివరిస్తూఅధికారుల విధి నిర్వహణలో తన సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు. మనం ఉద్యోగంలో చేరినప్పుడే మన పదవి విరమణ తేదీ నిర్ణయించ బడుతుందని, ఇన్ని సంవత్సరాల పాటు ప్రభుత్వానికి, ప్రజలకు అందించే సేవలను గుర్తించి సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించుకునేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, నేడు పదవి విరమణ పొందుతున్న సిబ్బంది సి.హెచ్.రాములు, మల్లేశంతో తనకు 25 సంవత్సరాల పరిచయం ఉందని, మల్లేశం మొదటి నుంచి చాలా నిజాయితీతో, దర్పంతో పని చేశారని, దఫేదర్ గా అతను పని చేసిన ప్రతి అధికారి వద్ద సిన్సియర్ గా పని చేశాడని, కార్యాలయంలో జరిగే అంశాలను బయటకి రానీయకుండా గోప్యత పాటించేవాడని అదనపు కలెక్టర్ తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ గా సి.హెచ్. రాములు తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించి విజయవంతంగా ఎటువంటి రిమార్కులు లేకుండా పదవి కాలం పూర్తి చేశారని అన్నారు. నేటితో పదవీ కాలం పూర్తిచేసుకొని పదవి విరమణ పొందుతున్న సి.హెచ్.రాములు, మల్లేశం వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవనం గడపాలని, భగవంతుడు వారికి మంచి ఆరోగ్యం, ప్రశాంతత కల్పించాలని కోరుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సి.హెచ్. రాములు విధి నిర్వహణలో వచ్చే సమస్యలకు త్వరగా స్పందించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేసేవారని అన్నారు. ఓపికగా పనిచేస్తూ ఆశించిన ఫలితాలు సాధించే వారని అన్నారు. రెవెన్యూ శాఖలో అనేక అధికారుల దగ్గర దఫేదర్ గా మల్లేశం విధులను పక్కాగా నిర్వహించారని అదనపు కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందిన తర్వాత సిహెచ్ రాములు మల్లేశం వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడపాలని, మంచి ఆరోగ్యంతో ఉండాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. పదవి విరమణ పొందిన ఆర్‌బీ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్. రాములు మాట్లాడుతూ, రోడ్లు భవనాల శాఖ లో కలెక్టర్ గైడెన్స్ తో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేయడం జరిగిందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నిర్మాణం శంకుస్థాపన దశ నుంచి దాన్ని పూర్తి

# గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడాకారులను వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నుంచి వారి ప్రయాణాన్ని జండా ఊపి ప్రారంభించారు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 40 మంది క్రీడాకారులు ఎంపికవడం చాలా గర్వించదగా విషయమన్నారు..దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉందని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు జిల్లాలో మాస్టర్ అథ్లెట్స్ అంతర్జాతీయ క్రీడల్లో పాలుపంచుకోవడం అభినందనీయం . క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి ..యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.వారు ఎంచుకున్న క్రీడా రంగాల్లో రాణిస్తూ ముందుకు పోవాలన్నారు.. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దారుణ్యంతో పాటు మానసిక ఉల్లాసము కలుగుతుందన్నారు.. క్రీడాకారులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడం వలన క్రీడాకారుల మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు .. ప్రపంచంలోనే ఇతర క్రీడాకారులతో పోటీపడుతూ అందులో విజయం సాధించి మన ప్రాంతానికి ఒక గొప్ప పేరు తేవాలని అన్నారు.. గతంలో మన ప్రాంతంలో వాలీబాల్ కబడ్డీలకు టోర్నమెంట్లు నిర్వహించమని రానున్న రోజుల్లో కూడా నిర్వహిస్తామన్నారు.. ఒక గ్రామీణ ప్రాంతం నుండి వచ్చినవాడిగా క్రీడాకారులకు అనునిత్యం ప్రోత్సాహం అందిస్తానన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకెష్,నాయకులు అన్నారం శ్రీనివాస్ మరియు క్రీడాకారులు తదితరులు ఉన్నారు..

# పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నియంత్రించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, మే -31: జిల్లాలో పొగాకు ఉత్పత్తుల వాడకం నియంత్రించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి పొగాకు వ్యతిరేక దినోత్సవం నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో పొగాకు కంట్రోల్ అంశంపై అదనపు కలెక్టర్ పి గౌతమితో కలిసి జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ పొగాకు వాడకాన్ని నియంత్రించేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న బహిరంగ ప్రదేశాల్లో పొగ త్రాగకూడదు అనే స్పష్టమైన బోర్డులను ఏర్పాటు చేయాలని, సమీకృత జిల్లా కలెక్టరేట్ మొదలుకొని వేములవాడ ఆలయం, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు ఆసుపత్రులు మండల కార్యాలయాలు, బస్టాండ్ , ఆలయాలు, మార్కెట్, సినిమా థియేటర్లు మొదలగు జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో జూన్ 15 నాటికి పొగాకు త్రాగకూడదు అనే బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ చివరి నాటికి జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో పొగాకు వాడకం వల్ల కలిగే కష్టాలను విద్యార్థులకు స్పష్టంగా వివరించాలని, పొగాకు ఉత్పత్తులు వాడకం వ్యతిరేకంగా వ్యాసరచన పోటీలు, వివిధ రకాల పోటీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న ఇంటర్ ,డిగ్రీ కళాశాలలో పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ వైద్యులు ప్రత్యేక సెషన్స్, కాన్సిల్లింగ్ నిర్వహించాలని కలెక్టర్ కోరారు. పొగాకు త్రాగే అలవాటున్న వ్యక్తులు ఆ అలవాటు మానుకునేలా సహకారం అందించేందుకు జిల్లాలో డీ అడక్షన్ కేంద్రం, మద్యం పొగాకు వంటి దురలవాట్లు ఉన్న వారి కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన డీ అడక్షన్ కేంద్రం వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టం -2003 పై అవగాహన కలిగి అందులోని నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం, పొగాకు ఉత్పత్తులపై ప్రచారం , విద్యాలయాల చుట్టూ 100 గజముల లోపు పొగాకు సేవనం, ఉత్పత్తులపై అమ్మకం నిషేదమని,18సం.లలోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం, వారిచే అమ్మించడం నిషేదమని, ఈ నిబంధనలు జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ సుమన్ మోహన్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, డి.పి.అర్. ఓ. వి.శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో హనుమాన్ జయంతి ఉత్సవాలు



తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీక్ష విరమణ కోసం హనుమాన్ మాలధారులు, భక్తులు భారీగా తరలివస్తుండటంతో.. రామనామస్మరణలో కొండగట్టు మారుమోగిపోతోంది. కొండపైకి చేరేందుకు ఆర్టీసీ 4 ఉచిత బస్సులు నడుపుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, చలువపందిళ్లు ఏర్పాటు చేశారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.